# వాంటెడ్ గురూజీస్

"గురూజీ" అన్నాడు గుర్నాథం వినయంగా. ఏమిటన్నట్లు చూశాడు గురూజీ.

"మనవాడొకడు ఆపదలో వున్నాడు..." అని ఆగిపోయాడు గుర్నాథం.

"వాడి సీరియల్ నెంబరెంత?" అన్నాడు కాఫీకప్పు ఖాళీచేసి కర్చీఫ్‌తో పెదవులు తుడుచుకుంటున్న గురూజీ, ఆ ప్రశ్నకి కాస్త తబ్బిబ్బయినట్లగుపించాడు. అఖరికి "వాడింకా మన బృందంలోకి ఎన్‌రోల్ కాలేదు గురూ

గారూ!" అన్నాడు చల్లకొచ్చి ముంత దాయట మెందు కన్న ధోరణిలో గుర్నాథం.

"గుర్నాథం! నీకు తెలీందేముంది? ఈ రోజుల్లో బారిష్టరు చదివిన లాయర్లు, ఐ సి. యస్. చదివిన కలెక్టర్లు ఎలా కరువైనారో అంత కరువొచ్చి పడింది గురూజీ ఉద్యోగాలకి, బీహారు కరువులాంటిదైనా ఫర్వాలేదు. గట్టిగా వర్షాలు పడితే మామూలయ్యే కరువది, కానీ, యిది అలాంటిది కాదే! ఎంత లేదన్నా నా శిష్యబృందంలో కెల్లా అగ్రగణివీ నాకు కుడిచెయ్యిలాంటి వాడివి నా కష్టసుఖాలు నీకేగద తెలిసేది.

నిన్నగాక మొన్న చలపతిగాడు "చచ్చిపోతున్నాను దేవుడోయ్" అని వెర్రికేకలు పెట్టి నటరాజ నృత్యం చేస్తే వాడి ప్రేమ పైత్యానికి విరుగుడుగ ప్రియదర్శినికి పరిచయం చేశాము. నానా అగచాట్లుపడి ఆ పని సాధిస్తే యింత వరకూ మన మొహమేమన్నా మళ్లీ చూశాడా? ప్రేయసితో బాటు "క్లియోపాత్ర" సిన్మా బాల్కనీలో అగుపించి చూడనట్లు మొహం చాటు చేసుకుని ఆవిడగారితో అయిదు పైసలు ఖరీదుచేయని జోక్సు కట్ చేస్తు నవ్వేయసాగాడు- అః ఇదీవరస. నాకు చివరికి భగ్న ప్రేమికుల మీద విరక్తి కలుగుతుందోయ్" అని ఊరుకున్నారు గురూజీ.

"గుర్నాథం" గురువుగారికో సిగరెట్టిచ్చి తానొకటి నోట్లో పెట్టుకుని రెంటినీ వెలిగించాడు. గట్టిగా ఓ దమ్ము

లాగి "సర్వేజనా సుఖినో భవంతు" అన్నారు మీలాంటి పెద్దలు పరోపకారం ఇదం శరీరం" అనే ఆర్యోక్తి ఉండనే ఉన్నది. కాబట్టి కేశవరావు కేసు మీరు టేకప్ చేయాలని న్యాయం తరఫున అర్థిస్తున్నాను. కాదనకండి" అన్నాడు "గురునాథం" గురూగారికేసి చూస్తూ.

"గురూజీ" మౌనంగా ఊరుకున్నాడు తాపీగా ధూమపానం చేస్తూ.

"ఒన్ బై త్రీ స్ట్రాంగ్ కాఫీ— సాదా పెసర... ఒక గారె సాంబారు..." అన్న కేకలు విన్పిస్తున్నాయి సర్వర్ల నోటివెంట. వాటిని వింటూంటే "గురూజీ" కెందుకో నవ్వొచ్చింది. "జీవితాలంత అధ్వాన్నంగా తయారైనాయి పూర్వం ఒన్ బై టూ కాఫీ ఉండేది. ఇప్పుడు ఇంకో మెట్టు ఎక్కింది. డబుల్ రోస్టు మసాలా పెసర కేకలు అదివరకంతట విచ్చలవిడిగా విన్పించటంలా ఒకగారె... సాంబారుతో పొట్ట నింపటానికి తాపత్రయపడుతున్నారు జనం. సాధ్య పడకపోతే రెండుగ్లాసుల నీళ్ళు ఉండనేవున్నాయి"

"దేశం ఎందుకో నాశనం అయిపోతోంది? మనిషి సాలెగూట్లో ఈగలా పీగిపోతున్నాడు..." గురూజీ ఆలోచనలు ఆగలేదు. ఇంకా ఇంకా ముందుకు వెళ్ళాయి. వెనకటి రోజుల్లో తను కాలేజీలో చదివేరోజుల్లో "గురూజీ" పదవికెంత గిట్టుబాటు వుండేది. అందరికీ అంత తేలిగ్గా

"గురూజీ" పోస్టుపోలియో వారికేదా? దానికి క్వాలిఫికేషన్స్ బోలెడు తగలడ్డాయి. గురూజీ అయ్యే కుర్రాడికి వరుసగా- అందరినీ ఆకర్షించే అందం, ఎవరినీ నొప్పించని వాక్చాతుర్యం కథ అడ్డం తిరిగితే అవతలవాడిని అరవటానికి ఓపికలేని రీతిలో చితగ్గొట్టగల దేహదారుఢ్యం ఎట్సెట్రా ఎట్సెట్రా అవసరం అయ్యేవి. వీటన్నిటినీ మించి కాస్త మనోనిగ్రహం, పాపభీతి కూడ అవసరం.

"ఫలానా అమ్మాయి నా హృదయాన్ని "రాబ్" చేసే గురూగ్గారూ!" అని గుండె పోగొట్టుకున్న మనిషెవరన్నా మొరబెట్టుకుంటే, నిజంగా ఆ అమ్మాయిలో అంతటి అసమాన సౌందర్యమే వుంటే గురూగారుకూడ హృదయాన్ని గులాబీ పువ్వులా అర్పించేయకూడదు. ఇది మనోనిగ్రహానికి సంబంధించిన విషయం.

రెండో విధంలో- ఆమె, యీ గురూజీ మధ్యవర్తిత్వానికి నవ్వి దమయంతి పోజుపెట్టి "నలమహారాజులాంటి మీరుండగా యమధర్మరాజు లాంటి ధర్మారావు విషయం వల్లెవేస్తారు దేనికి? ఐ లైక్ యు మోర్ దేన్ హిమ్ మిస్టర్ గురూజీ ఐ లవ్ యు... ప్లీజ్ డోన్టు డిజ్ అపాయింట్ మీ" అని వేడుకుంటే— వెంటనే మంచులా మారిపోయి, "ఐ టూ లవ్ యు మిస్ దమయంతీ!" అనేయటం మిత్రద్రోహం, పాపం! అందుకోసమే పాపభీతికూడా అవుసరం.

కథా నిలయం
970



ఇన్ని క్వాలిఫికేషన్స్ వుంచుకుని, పెంచుకుని ఎల్లరి హానుభూతిని పొంది ఆఖరికి గురూజీ పదవిని పొందిన వ్యక్తి సామాన్యుడా? అంటే కాదు- కాదు- కాదు- ముమ్మాటికి కాదు.

గుర్నాథం సిగరెట్టు ఆఖరి దమ్ముకివచ్చికది, గురూజీ సిగరెట్టు ఆష్ట్రేలో దాక్కుంది.

"సరే ఇంతకీ కేశవరావు కేసు విషయాలేంటో చెప్పు" అన్నాడు గురూజీ ఆసక్తిగా శిష్యాగ్రణిని వీక్షిస్తూ గుర్నాథం మొహంలో ఉషారు తావుచేసుకుంది. సిగరెట్ ఆష్ట్రేలో ముంచేసి గట్టిగా పీల్చి చెప్పనారంభించాడు.

"కేశవరావు బి కామ్‌లో నా క్లాస్‌మేటు. అప్పట్లో అతనికి నోట్లో నాలిక లేదు కాలేజీ చదువు ముగించుకుని బయటపడి ఉద్యోగాన్వేషణకి బయలుదేరినప్పుడు మనిషికి నాలిక అనేది చాలా అవసరం అని తెలిసొచ్చిందట. ఓ రోజున నాకు కనపడి విచారంగా నవ్వాడు విషయం ఏమిటన్నా "గురూ గురూ! నాకో నాణ్యమైన నాలిక కొని పెట్టండి" అన్నాడు.

నేను—"చూడు కేశీ నేనానాడే మనిద్దరం కాలేజీలో చదివే రోజులలోనే నీకో మంచి నాలుక అవుసరమనుకున్నా, కాని నీకు చెబుదామనుకుంటే ఏం మండిపడతావోనని అనలేదు. ఇహపోతే నేను గురా ధమేగా: గురువుని కాలేను! ఆ క్వాలిఫికేషన్సునాలో ఏడవలేదు. మా గురూగారు వేరే

వున్నారు. వారికి నిన్ను పరిచయం చేస్తాను. ముందు పర్మిషన్ తీసుకోవాలనుకో. ఆయన నీ కాల్టే శ్రమలేకుండా, నీ నాలికనే "షారెన్స్" చేసి, అవసరమైతే ఫైలింగ్ చేసి— దానికవసరమైన షేప్ ఇస్తాడు" అన్నా.

"ఎంత చల్లనిమాట చెప్పావు గురూ... ఐ మీన్ గుర్నాథం! అప్పట్లో అసలయిన గురూగార్లు కాలేజీ మొత్తం మీద ఒకళ్ళో యిద్దరో వుండేవాళ్ళు వారివల్ల విద్యార్థి బృందానికింత "హెల్ప్‌ఫుల్"గా వుండేది. అలాంటి గురూగార్లు కనిపించక, అంతా డూప్లికేట్సు మయమై చివరకు "వాంటెడ్ గురూజీస్" పేరుతో పత్రికా ప్రకటన యిద్దామనుకుంటున్నాను ఆపద్బాంధవుడిలా అడుకున్నావు త్వరలో మీ గురూగారి శిష్యపరమాణువుల్లో నన్నొక "ఐటమ్"గా వ్రనోల్ చేయించు బాబ్బాబూ—" అంటూ బ్రతిమాలుకున్నాడు.

"యిది శిష్యునికి 'యింట్రొడక్షన్' ఇక ఆ ముఖం వదిలి అసలు విషయంలోకి దిగు—" అన్నాడు మరో సిగరెట్టు ముట్టించుకుంటూ.

"గురూజీ"

"కుప్తంగా చెప్పాలంటే కేశవరావు నిరుద్యోగి" అంటూ తనూ ఓ సిగరెట్ వెలిగించుకున్నాడు గుర్నాథం.

"ప్చ్... కేసులో బలంలేదు. ఇలాంటి కేసులుమనం పట్టం అయినా నాకు తెలీక అడుగుతాను గుర్నాథం! మనం నిరుద్యోగులమన్న విషయం ఎరుగుదువుకద! లైక్ పోల్స్ రిపెల్- అన్నసూత్రం కూడా నీకు తెలుసు..."

గురునాథం గలగల గల నవ్వేడు.

"క్షమించండి గురూగారూ! యిలా నవ్వటం తప్పే ఒప్పుకుంటున్నాను. కానీ, నవ్వు ఆపుకోలేకపోయాను. ఎందుకంటే ఈ శిష్యుడి గురించి తప్పుగా అర్థంచేసుకున్నందుకు. కేశవరావు నిరుద్యోగి అన్నాను కానీ బీదవాడననలేదు. అతనికి వెనకాల బోలెడుంది."

గురూజీ ఆశ్చర్యంగా మొహం పెట్టి "అయితే ఉద్యోగం పురుషలక్షణం సూత్రాన్ని ఆచరిద్దామనుకునే మనిషా ఏమిటి?" అన్నాడు బెంగాలీ పాత్రలాగ.

"యిటీజ్ ఎగ్జాట్లీ రైట్..."

"అయితే ఆలస్యం దేనికి ఎన్‌రోల్ చేసెయ్యి! బైదిబై మనిషిలో మైజర్ గుణాలు ఏమీ లేవుగదా?"
"అనుమానం వెలిబుచ్చాడు.

"అబ్బే అలాంటివాడు కాదు. ఎక్స్‌ట్రావిగెంట్ పావలా వస్తువుని అర్థరూపాయికి కొనే తాహతు, అలవాటు వున్న మనిషి..."

"రైటో! మరి ఎక్కడ కల్సుకుందాం?" అన్నాడు గురూజీ.

"ఎక్కడో దేనికి హోటల్ మనోరమ అండర్ గ్రౌండులో ఆదివారం కల్సుకుందాం..." అన్నాడు గురునాథం.

"అటునుంచి అటే లీలా మహల్ "డిసైప్లిన్" చూద్దాం..."

"అగ్రీడ్..." అంటూ షేక్‌హాండు యిచ్చి "బై బై" చెప్పి గాంధీనగరంవైపు వెళ్ళేడు గుర్నాథం,

* * * *

"నమస్కారం సార్! నన్ను "కేశవరావు" అంటారు" అంటూ చేతులు జోడించాడు కేశవరావు.

గురూజీ అతన్ని ఆపాదమస్తకం పరిశీలించి "వెల్... గ్లాడ్ టు మీట్ యూ..." అంటూ హస్తచాలనం చేశాడు. కేశవరావు ముఖం సంతోషంతో వెలిగిపోయింది. ఖ్యాతీ పెరిగింది. "రండిసార్...మీ పరిచయమైనసంతోష సమయంలో మన సమావేశానికి రిఫ్రెష్‌మెంటుతో ప్రారంభం పలుకుదాం." అంటూ మనోరమ లోపలికి దారి తీశాడు కేశవరావు.

"ఏం గురూగారూ! ఎర్ కండిషన్ చూస్తారా?" అన్నాడు గుర్నాథం.

"ఎర్ కండిషన్ చూట్టం ఏముందోయి గుర్నాథం? అది మనకేమన్నా కొత్తా! ఎన్ని సార్లు మోడరన్ కేఫ్‌లోకి వెల్‌కమ్‌లోకి ఎన్నిమార్లు వెళ్ళాం? అండర్ గ్రౌండ్‌కి వెళదాం పదండి" అన్నాడు గురూగారు.

అండర్‌గ్రౌండ్ హోటలు అతిశుభ్రంగా, అందంగా వుంది. బల్లలు, పరిసరాలూ అద్దాల్లా వున్నాయి. "ఎలా వుంది కేశవ్? యికనుండీ యిలాగే పిలుస్తాను...అభ్యంతరం లేకపోతే" గురూగారు.

"ప్లీజ్ యూ ప్లీజ్ గురుగారూ. అదేకద బ్యూటీ. మీరు ఎలా పిలిచినా పలుకుతాను, "కేశవరావు" అన్నా కేశవ్ అన్నా. ఏయ్ అన్నా—ఏమని పిలిచినా పలుకుతాను" అన్నాడు కేశవ్ ఎంతో భక్తిగా.

"దారిలోకొస్తున్నాడు..." అనుకున్నాడు గురువు గారు మనస్సులో.

"ఆఁ...హోటలు ఎలా వుందని కదూ అడిగేరు? హోటలు ఓపెనింగురోజునే విజిటర్ గా వున్నాను అందు వలన మొదటిమాటు కాదనుకోండి చూట్టం కానీ అభిప్రాయం అడిగారు కాబట్టి చెప్పటం సభ్యత. "వహ్వా"గా వుంది ఈజిట్ కరెక్ట్?"

"డామ్ కరెక్టు" అన్నాడు గురునాథం అందుకుని అంతలో ఆర్డరిచ్చిన సరుకులొచ్చాయి. ఆరగింపుమీద పడ్డారు. ఆ మాటా ఈ మాటా చెప్పుకుంటూ నవ్వులతో కేరింతలతో ఫలహారం కానిచ్చి లీలామహల్ లోకి దారి తీశారు.

"యిప్పుడు చెప్పు కేశవ్? నీ ప్రాబ్లమ్సేమిటో" అన్నాడు గురువుగారు తాపీగా పడక్కుర్చీలో వాలి పనామా సిగరెట్ పొగతో రింగులు సృష్టిస్తూ.

కేశవ్ లెక్చరివ్వటానికి సిద్ధమయ్యేవాడిలా గొంతు సవరించుకున్నాడు. "ఈ విశ్రాంతికాలంలో..." అని ఏదో చెప్పబోతుండగా గురునాథం అడ్డం తగిలాడు.

"అంత విస్తీర్ణమయిన సమస్య, చర్చ మనకొద్దు కేశవం."

"ఈ ప్రపంచంలో..."

"నో.. నో..."

"ఈ భరతఖండంలో..."

"స్టిల్ కమ్‌డౌన్ కమ్‌టూ విజయవాడ అండ్ యువర్ పర్సనల్ మాటర్" గురునాధం.

"వెల్ క్లుప్తంగా చెప్పేస్తాను. ఉద్యోగం పురుషలక్షణం అని ఎవరో అన్నారుట. అందువలన పురుషులకి ఉద్యోగ గౌరవం ఒకటి గట్టిగా ఏర్పడిపోయింది అవసరం వున్నా లేక పోయినాసరే.

ఇవుడు నాకొచ్చిన చిక్కు విటంటే, మా మేనమామ కూతురు సుగుణ నేనూ గాఢంగా లవ్ చేసుకున్నాం. కానీ పురుషలక్షణం ఉద్యోగం లేనంతవరకూ నన్ను పెళ్ళిచేసుకోనంటోంది."

"ఉద్యోగం కోసం ప్రయత్నించలేదా?"

"నాకు గుమాస్తా ఉద్యోగాలవీ చేయటం యిష్టం లేదు ఇటీజ్ బిలో డిగ్నిటీ..."

"గుడ్ హెవెన్! గుమాస్తా ఉద్యోగం బిమ్యే. వాళ్ళని కూడా కన్నెత్తి చూడని కరువు రోజుల్లో కూడ దాని ఖర్మకాలి "బిలోడిగ్నిటీ..." అయికూర్చుందా?" అని విస్తుపోయాడు గురూజీ.

"కాబట్టి నా డిగ్నిటీకి లోపం లేకుండా వుండే ఉద్యోగం కావాలి..." అంటూ ముగించేడు కేశవ్.

"గురూజీ" దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు పోజుపెట్టాడు.

"రాబడి హెచ్చుగా వుండాలా?" కనుబొమ్మలు ముడిచి అడిగాడు శిష్యుణ్ణి. అతనెలాగూ సిఫారసుకోసం ప్రాకులాటం లేదని గ్రహించిన తర్వాత ఉచితసలహా ఇవ్వ టాన్కి సంసిద్ధుడైనాడు గురూజీ.

"రాబడి బెంగలేదు. ఏమీరాని పదవి అయినా ఫర్వాలేదు, పేరు ప్రఖ్యాతులు మాత్రం బ్రహ్మాండంగా ఉండాలి."

"గురూ" మరో అయిదు నిముషాలు తీవ్రంగా యోచించాడు.

"హేఫ్ఫీడేస్! తట్టింది అయిడియా?" సంతోషంగా అరిచాడు గురూజీ.

"చెప్పెయ్యండి మరిత్వరగా?" అన్నాడు "కేశవ్" సస్పెన్సు భరించలేక,

"దమ్మిడీ ఆదాయం ఉండదు. కాని. లక్షలాది ప్రజలకు అబ్బని అదృష్టం పడుతుంది. ప్రతి వారపత్రికలలోనూ పేరుపడుతుంది కలికాలపు దేవతలతో సందర్శన, సంభాషణ భాగ్యం అబ్బుతుంది'

"కేశవ్" ఆనందంతో బెలూన్‌లాగా ఉబ్బిపోయేడు.

"చెప్పండి గురూజీ? ఆలశ్యం చెయ్యకండి" వేగిరి పడ్డాడు.

"గురూజీ" మందస్మితంచేసి "ఆగునాయనా? అంత వేగిరపడితే ఎలా? నిదానం ప్రధానం అన్నారు." అంటూ అనునయించేడు.

"ఆలస్యం అమృతం విషం అనికూడా అన్నారు గురూజీ" ఆ విషయాన్ని ఎక్కడ వాయిదా వేస్తాడోనన్న భయం కొద్దీ ఉదయి పోతున్నాడు "కేశవ్"

గుర్నాథానికి అప్పుడే విషయం కొంత గ్రాహ్యమైంది. వెంటనే తన పాత్ర ఆరంభించాడు. "చూడు కేశీ! నువ్వు అలా అవసరపడితే పనులు చెడిపోగలవు. దేవుడ్ని నమ్మకపోతే వరం ఎలా లభించదో గురూజీని నమ్మకపోయినా అంతే, కాబట్టి విషయాన్ని రేపటికి వాయిదా వేసి మొదట ఆత్మారాముణ్ని ఆనందపరుద్దాం లేవండి..." అంటూ తనూ లేచాడు.

"పాకెట్ చింత అక్కర్లేదు కేశవ్ ఈ వేళ బిల్లునాది" అన్నాడు గురూజీ.

"నన్నలా కించపరచకండి గురూజీ. నేను మీ ప్రక్కనుండగా మీరు బిల్లుచెల్లిస్తే, తెలంగాణా విడిపోయినంత ఒట్టు" అన్నాడు కేశవ.

గురూజీ మరేమీ అభ్యంతరం చెప్పలేదు. ముగ్గురూ గవర్నర్ పేట్ సెంటర్లో కెళ్ళారు.

* * * *

"డట్స్ గుడ్ లక్కీగావున్నా విప్పండు. ఏదీ! నేనే ప్రముఖ సినీతార కె. ఆర్. విజయ అనుకుని ఇంటర్వ్యూ తీసుకో..." అన్నాడు గురూజీ, తర్ఫీదు ఎంతవరకు ఫలించిందో చూద్దామని.

గొంతు సవరించుకున్నాడు, చేతిలో షార్టుహాండ్ బుక్ పెన్సిలూవున్నాయి. ప్రశ్నలుముందే రాయబడి వున్నాయి. జవాబుకి జాగా వదిలివేయబడివుంది. నీటుగా డ్రస్ చేసుకుని వున్నాడు కేశవ్.

"నమస్కారమండి. నేను "జనముఖి" వారపత్రిక సినీ విలేఖర్ని మా పాఠకుల వుత్సాహాన్ని పురస్కరించుకుని మీతో ఇంటర్వ్యూ జరపటానికి వచ్చేను..."ఆగి రెస్పాన్సు కోసం చూసేడు. గురూజీ "గోహెడ్" అన్నట్లు మంద హాసంతో తల పంకించేడు.

"గుర్నాథం" ఉన్నట్టుండి గొంతుఎత్తేడు

"ఎక్స్యూజ్ మీ, గురూజీ కేశవ్ కి యిన్స్పిరేషన్ కలగటానికి అతని ప్రశ్నలకి నేను సమాధానాలిస్తాను. సరేనా?"

"ఆల్ రైట్" అన్నాడు గురూజీ.

"నొ, కంటిన్యూ—" అన్నాడు గుర్నాథం. కేశవ్—

"మీకు తెలుగు పరిశ్రమ మీదనున్న అభిప్రాయం ఏమిటి?"

"మంచి టీమ్స్ వున్నాయి. ఆత్మీయంగా, కలివిడిగా వుంటారు"[గురునాథం] "మీరీ భావనుయింత సులభంగా

యెలా నేర్చుకోగలిగారు?" "సినీపరిశ్రమలో కృషి. అదృష్టం వుంటే అసాధ్యాలుండవు"

"మీకే కూరఅంటే యిష్టం? ఏపచ్చడి యిష్టం? మా గోంగూర తిన్నారా ఎప్పుడైనా! ఎలావుంది మీకు?"

"నాకు చెమ్మీన్ చేపకూరచాలాఇష్టం టొమాటో చెట్నీ ఆప్యాయంగా తింటాను కానీ, మీ గోంగూర పచ్చడి...మైగాడ్ చాలా ఖారం..."అంటూ అభినయించేడు గుర్నాథం.

పొట్టచెక్కలయ్యేలా నవ్వేసారు గురూజీ, కేశవ్.

"డట్సాల్ ఫర్ దిడే. ఐనోడియర్ శిష్యా. నువ్వో రోజున పెద్దజర్నలిస్టువైపోతావ్. మద్రాసులో మకాం వేస్తావ్. మోహనకుమార్ లాగా ఓనాడు "జాక్ పాట్" కొట్టేస్తావు ఎటొచ్చీ మమ్మల్ని మర్చిపోకు మా ఎడ్రసు జ్ఞాపకం రాకపోతే. "వాంటెడ్ గురూజీ" అంటూ ఒక ప్రకటన యిచ్చి క్రింద నీ చిరునామాయివ్వు, రెక్కలు గట్టుకు వాల్తాం" అన్నాడు గురూజీ.

"థాంక్స ఏమిలియన్ గురూజీ" అన్నాడు కృతజ్ఞతతో "కేశవ్".

"కేశవకి పెళ్ళయిఅపుడే యిద్దరు పిల్లలటకూడాను." అన్నాడు గుర్నాథం రైల్లోంచీ బైటకిచూస్తూ. చెట్లూ, చేమలు టెలిగ్రాఫ్ స్థంభాలూ వెనక్కుపరుగెడుతున్నాయ్. రైలు "మద్రాసు" వైపు దూసుకుపోతోంది. (కేశవ్"

యిచ్చాడు (ప్రొడ్యూసర్! ఆమధ్య పేపర్లో అతని జీవిత సంగ్రహం పడింది.)

"ఇంతకీ నీ బాధ ఏమిటి గుర్నాధం! మా నాన్న కోరినకట్నం రాలేదని నీ పెళ్ళి ఆగిపోయిందనేనా! డోన్టు వర్రీ. వేసేద్దాం దానికో ప్లాను."

"ప్లాను కాదు ప్రణాళిక!" అంటూ సణిగేడు గుర్నాధం.

"అది "గురూజీ"కి విన్పించలేదు. వారిదృష్టి పేపరులో ఓ ప్రకటనమీద వుంది. హెడ్డింగ్-

"వాంటెడ్ గురూజీ"

—o—